636) భైరవి

ప॥ ఏపాటిగలవాడ నిదివో నేను । నాపాటు చూచి హరి నన్ను గావగదవే ॥

చ॥ నిలువు నూరు వండీని నిచ్చలు నీదేహ మైతే । వొలిసీ దుఃఖములకు నోరువ లేదు ।
కులము గోటిసేసును గుంపుల జన్మాదులైతే । అలరి వోరులబోయి అడిగేదే మెపుడు ॥

చ॥ పట్టితే పసిడి రాలీ బచ్చనసంసారము । గుట్టుదెలియ బ్రాణము కూటిచేతిది ।
పుట్టిపడీ మానుషము వొకనాటి కొకనాడు । పట్టికాంతలయెదుట భంగపడే మిదివో ॥

చ॥ చేరి చెట్టడిచితెను చేటడు చుట్టరికాలు । యీరీతి నిన్నాళ్ళుదాకా నెందుండిరో ।
అరిచితే మూరెడెక్కెనదే నామకీర్న్నము । కూరిమి శ్రీవేంకటేశ కొననాలికెకును ॥